క్లుప్తంగా

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: సుద్దాల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఒద్యారపు శంకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా దొబ్బల రాజయ్య, సభ్యులుగా దొబ్బల దేవయ్య, రాజయ్య, సంజీవ్, ధర్మేందర్, స్వామి, దాస్ ఎన్నికయ్యారు.
మండల మాలల ఐక్య పోరాట సమితి అధ్యక్షుడిగా మాందాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎడ్ల సుధాకర్, మాదాస్ భూమయ్య, కార్యదర్శిగా కులేరు బాబు, ప్రధాన కార్యదర్శిగా నక్క పర్శరాములు, కోశాధికారిగా ఎరవెల్లి ప్రసాద్, గౌరవాధ్యక్షుడిగా కులేరు చంద్రయ్యను ఎన్నుకున్నారు.

బీఎస్ రాములుకు సన్మానం

సిరిసిల్లటౌన్: ప్రముఖ రచయిత, పండితుడు, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు జన్మదినం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డం నర్సయ్య హాజరయ్యారు. రాములును సత్కరించారు.

భవన కార్మికుల సంక్షేమానికి పోరాటం

సిరిసిల్లటౌన్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి నిరంతర పోరాటం చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ సంఘం(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్లలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో జరిగిన యూనియన్ సమావేశంలో మాట్లాడారు. గీసా భిక్షపతి, గురజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

బోయినపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆంక్షలు, కొర్రీలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందించారు. ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్‌గా కేదారేశ్వర్



ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధ్యాపకులు

కోనరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కేదారేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన శ్రీలక్ష్మి బదిలీపై వెళ్లగా.. సిరిసిల్లలోని బాయ్స్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న కేదారేశ్వర్‌ను కోనరావుపేటకు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ భూమేశ్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ స్టేడియం పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ స్టేడియాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

ఆటో డ్రైవర్లపై ఆరోపణలు సరికాదు



పోలీసులతో మాట్లాడుతున్న ఆటో డ్రైవర్లు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట బస్టాండ్ ప్రాంతంలో ఓ కారులో జరిగిన దొంగతనానికి సంబంధించి ఆటో డ్రైవర్లపై ఆరోపణలు చేయడం సరికాదని మండల ఆటో డ్రైవర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసులను కలిసి దొంగతనంపై ఆటో డ్రైవర్లపై నిందలు వేయడం సమంజసం కాదన్నారు. తాగుడుకు బానిసై ఆటో డ్రైవర్లు దొంగతనాలు చేస్తున్నారని కారు యజమాని అనడాన్ని తీవ్రంగా ఖండించారు.

వసతి గృహాల సందర్శన

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ శుక్రవారం సందర్శించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో సరైన వసతులు కల్పించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేశ్, నవీన్, తిరుపతి, సాయి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా గ్రంథాలయ భవనం



వేములవాడ మండల ప్రజాపరిషత్ కాంప్లెక్స్‌లో అన్ని హంగులతో కూడిన నూతన గ్రంథాలయ భవనం నిర్మించారు. సుమారు రూ.1.45కోట్లతో చేపట్టారు. గ్రంథాలయం జీ ప్లస్ వన్ పద్ధతిలో రెండు పెద్ద హాళ్లు, విశాలమైన గదులు, గ్రంథాలయ అధికారి, పుస్తకాల, రీడింగ్ గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఇలా అన్ని వసతులు, భవనానికి పెయింట్‌తో సహా గ్రంథాలయం నిర్మాణ పనులు ఏప్రిల్ మాసం చివరిలో పనులు పూర్తి చేసి ప్రారంభానికి హడావిడి చేసి వదిలేశారు. ఇప్పటివరకు గ్రంథాలయం ఎందుకు ప్రారంభించలేదనేది ఎవరికీ అంతుచిక్కడం లేదని స్థానికులు అంటున్నారు. అన్ని పనులు పూర్తి చేసి నాలుగు నెలలుగా గ్రంథాలయం నూతన భవనాన్ని అలంకారప్రాయంగా వదిలేశారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికయినా అధికారులు పట్టించుకొని గ్రంథాలయం ప్రారంభిస్తే పాఠకులకు సౌకర్యవంతంగా ఉంటుందని అంటున్నారు.

– వేములవాడఅర్బన్



బోయినపల్లి: ఇస్రో ఆకృతిలో విలాసాగర్ హైస్కూల్ విద్యార్థులు

ఘనంగా అంతరిక్ష దినోత్సవం

బోయినపల్లి(చొప్పదండి): విలాసాగర్ హైస్కూల్ ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ మాదిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ అంతరిక్ష దిన వేడుకలు ఆకట్టుకున్నాయి. ఇస్రో ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శనను చూసి పలువురు అభినందించారు. అంతరిక్ష రంగంపై క్విజ్ పోటీ నిర్వహించారు.
సిరిసిల్లటౌన్: సిరిసిల్ల నెహ్రూనగర్ జిల్లాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల చిత్రాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.
వేములవాడఅర్బన్: రుద్రవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అంతరిక్షానికి సంబంధించిన సౌర కుటుంబం, చంద్ర గ్రహణం, చంద్రుడి ఆకృతిలో మార్పులు, భూకృత్రిమ ఉపగ్రహాలు, వివిధ అంశాలకు సంబంధించిన చార్టులను ఏర్పాటు చేశారు.
వీర్నపల్లి: గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



చింతలపల్లెలో భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

తంగళ్లపల్లి: కస్బెకట్కూర్ హామ్లెట్ గ్రామం చింతలపల్లెలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు శుక్రవారం భూమిపూజ చేశారు. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్‌గౌడ్, నాయకులు జూపెల్లి రాజేశ్వర్‌రావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు పోచమ్మ ఆలయంలో పూజలు

బోయినపల్లి: తడగొండ గ్రామ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ భక్తబృందం శుక్రవారం తెలిపింది.

గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై గణేశ్

ముస్తాబాద్: పద్దెనిమిదేళ్ల లోపు చిన్నారుల రక్షణకు ప్రభుత్వం పోక్సో చట్టాన్ని తీసుకొచ్చిందని ఎస్సై చిందం గణేశ్ తెలిపారు. ముస్తాబాద్ జెడ్పీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. డాక్టర్ అర్చన, హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
వేములవాడఅర్బన్: చట్టానికి అందరూ సమానమేనని, తప్పు చేసిన క్రమంలో నిరూపణ అయితే శిక్ష తప్పదని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం పోక్సోపై అవగాహన కల్పించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కటకం అంజయ్య, వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం, షీటీం ఏఎస్సై ప్రమీల ఉన్నారు.
ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని వాణినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగికంగా ఇబ్బంది పెడితే 100 లేదా 1098 నంబర్‌కు డయల్ చేసి విషయం చెప్పాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కు అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: పాపయ్యపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. నాయకులు నక్క కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ముస్తాబాద్: మద్దికుంటకు చెందిన సుంచు రాజు మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతుండగా.. బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎల్‌వోసీని శుక్రవారం అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రాజుకు వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా.. ఆయన రూ.2.50లక్షల ఎల్‌వోసీని ఇప్పించారన్నారు.

విద్యాసెమినార్ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న టీఆర్‌టీఎఫ్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో టీఆర్‌టీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళల సమానత్వంపై విద్యాసెమినార్ కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ మాట్లాడుతూ.. ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో ప్రగతిని సాధించినా మహిళలకు మాత్రం తగిన రీతిలో స్థానం దక్కటం లేదని అన్నారు. అసమానతలను రూపుమాపడానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్స్ దేశవ్యాప్తంగా చర్చావేదికలు, సెమినార్లు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈనెల 25న ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్‌లోని స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ చాపెల్ రోడ్ నాంపల్లిలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు పోతుగంటి రమేశ్, బూట్ల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

ఇల్లంతకుంట: ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



సిరిసిల్లకల్చరల్: సీనియర్ సిటిజన్ల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు అనే అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. శివనగర్ కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్‌కు చెందిన అక్కెనపల్లి కిరణ్మయి, వేముల హర్షిత, ఎండీ అఫ్సరీ బేగం, వెంకంపేట హైస్కూల్‌కు చెందిన వేముల సహస్ర, ఎ.అశ్విత, డి.శిరీష ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెల్చుకున్నారు.

బీఆర్‌ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు: కాంగ్రెస్



వేములవాడ: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ: రైతులకు రుణమాఫీ అంశంలో బీఆర్‌ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకుల మాటలను రైతులు నమ్మొద్దని వేములవాడ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. చిలుక రమేశ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేశ్, ముప్పిడి శ్రీధర్, బొశెట్టి రవీందర్, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, గూడూరు మధు, అరుణ్ తేజచారి, నూగురి నాగభూషణం, ఆడగట్ల అనిత, కొక్కుల బాలకృష్ణ తదితరులున్నారు.
గంభీరావుపేట: ప్రజాదరణ కోల్పోతున్నామని ఉనికి చాటుకోవడానికి బీఆర్‌ఎస్ పార్టీ ఆరాటపడుతోందని, అందుకోసమే రుణమాఫీ కోసమంటూ ధర్నాలు చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాపగారి రాజుగౌడ్, మూల రాంచంద్రారెడ్డి, గంగి స్వామి, నాంపల్లి, లచ్చయ్య, నర్సింలు, ఎర్ర నర్సయ్య, దేశెట్టి రాజశేఖర్, ఎడబోయిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సద్ది లక్ష్మారెడ్డి, దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ సాహెబ్, రాంరెడ్డి, బుచ్చాగౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, దేవయ్య, శ్రీకాంత్‌రెడ్డి, గంగయ్య, నంది కిషన్ తదితరులు పాల్గొన్నారు.
వీర్నపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి బీఆర్‌ఎస్ నాయకులతో ధర్నాలు చేయిస్తున్నారని అన్నారు. రాములునాయక్, బి.టి.యాదవ్, పాటి దినకర్, చంద్రమౌళి, రాకేశ్‌గౌడ్, పర్లపల్లి దేవయ్య, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.
సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ రుణమాఫీని జీర్ణించుకోలేకపోతోందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చొప్పదండి ప్రకాశ్, వెద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిపై నామాపూర్ శివారులో ఓ చెట్టు ప్రమాదకరంగా ఉంది. రోడ్డుపైకి పూర్తిగా వంగి ఎప్పుడు పడుతుందోననే భయం వాహన చోదకులను వెంటాడుతోంది. ఇటీవల భారీ వర్షాలు, గాలివానకు చెట్టు ఒకవైపు వంగింది. భారీ వృక్షం వాహనాలపై పడకముందే ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఆర్అండ్‌బీ ఏఈఈ నరేందర్ సెల్ నంబర్: 9440818863

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048

లోకల్ వాయిస్

వైద్యులకు రక్షణ కల్పించాలి



ముస్తాబాద్: మనుషులకు ప్రాణాలు పోసే వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించాలి. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై జరిగిన సంఘటన పునరావృతం కాకుండా దేశంలో కఠిన చట్టాలు తీసుకురావాలి. దోషులను కఠినంగా శిక్షించినప్పుడే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయి. సభ్య సమాజం సిగ్గుపడేలా మహిళా వైద్యురాలిపై జరిగిన దారుణ సంఘటనపై దేశంలో చర్చ జరగాలి. ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో వైద్యులు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.

– రాచమడుగు సంతోష్‌రావు, ముస్తాబాద్

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	08	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	12	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	13	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	10	336

– వేములవాడ

పాఠశాలకు చేయూత

కోనరావుపేట: కనగర్తిలోని ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమవంతు చేయూతనందించారు. పాఠశాలలో 1996–97 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు రూ.50వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, యూపీఎస్ తదితర సామగ్రి అందించారు.

బాలికల కళాశాలలో కంటి వైద్యశిబిరం

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సిరిసిల్ల లయన్స్ క్లబ్, వెంకటేశ్వర కంటి ఐ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటిచూపు పరీక్షలు, కంటి చూపును కాపాడే విధానాలు వివరించారు. హాస్పిటల్ నిర్వాహకుడు భానుచందర్, ప్రిన్సిపాల్ జి.వనజకుమారి, లయన్స్ క్లబ్ సభ్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.
గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ మడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్ సహకారంతో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. నేవూరి కమలాకర్‌రెడ్డి, నరసింహారాజు, గొల్లపల్లి నాగరాజుగౌడ్, సంతోష్‌రెడ్డి, పర్శరాములుగౌడ్ పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: కళాశాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరం

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు విరాళం



విరాళం అందజేస్తున్న సతీశ్‌గౌడ్, అమర్‌గౌడ్

ఇల్లంతకుంట: కందికట్కూరు గ్రామంలో అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు గ్రామస్తులు ముత్యం సతీశ్‌గౌడ్, అమర్‌గౌడ్ రూ.లక్ష విరాళాన్ని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈనెల 25న కందికట్కూరు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఖర్చుల నిమిత్తం రూ.లక్ష విరాళం సతీశ్‌గౌడ్, అమర్‌గౌడ్ అందజేశారని సభ్యులు తెలిపారు.

మహిళా వైద్యురాలిపై దాడి అమానుషం



ముస్తాబాద్: కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై సభ్య సమాజం తలదించుకునేలా మానవ మృగాలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ముస్తాబాద్‌లో మహర్షి స్కూల్ విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.

ఏంసీ చైర్మన్‌గా అవకాశమివ్వండి

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంపాటు పని చేసిన తమకు పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ అధిష్ఠానానికి శుక్రవారం విజ్ఞప్తి చేశారు. పోతుగల్ ఏఎంసీ ఎస్సీ మహిళకు రిజర్వుడ్ అయ్యిందని, ఉన్నత విద్యావంతురాలైన తన భార్యకు చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జికి విజ్ఞప్తి చేశామన్నారు.

ఏఈవోకు వీడ్కోలు



ఇల్లంతకుంట: పొత్తూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దొడ్ల లతశ్రీ బదిలీ కాగా.. శుక్రవారం క్లస్టర్ గ్రామాల రైతులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఏడు సంవత్సరాలుగా లతశ్రీ పొత్తూరు వ్యవసాయ క్లస్టర్ కేంద్రంలో పని చేస్తుండగా.. సిరిసిల్ల వ్యవసాయ కార్యాలయానికి బదిలీ అయ్యారు. మండల వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సిరిసిల్ల అర్బన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ అన్నారు. పట్టణంలోని 34వ వార్డులో శుక్రవారం డ్రైడే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.